[కథానిక]

# కార్యకారణాలు

శ్రీ పంతుల శ్రీరామశాస్త్రి

ఇదివరకు ఏడేనిమి దేళ్ళాయి ఈ ఫొటోగ్రాఫరువృత్తిలో ఉన్నా, నాలో చిన్నపిల్లల ఫొటోలంటే అపరిమితమయిన ఉత్సాహం కలగడానికి ఆ రోజే మొదలు.

ఆనాడయినా, సరోజను మొట్టమొదట చూడ్డంతో నా కంత మంచి అభిప్రాయం ఏర్పడలేదు. వాళ్ల నాన్నగారి చెయ్యిపట్టుకొని నదురూ బెదురూ లేకుండా వచ్చి నువ్వేనా నా ఫొటో తీసేది అన్నట్లుగా నా మొగంలోకి చూడ్డంలో కొంత ప్రత్యేకత కనబడినమాట వాస్తవమే. కాని, నాలో చాలా కొత్తదనాన్ని తీసుకొని వచ్చిన పరిస్థితి వేరు. అంతా సర్దుబాటుచేసి, స్టూలుమీద కూర్చోబెట్టి, 'మరేం భయం లేదమ్మా, మీ నాన్నగారుకూడా ఇక్కడే ఉంటారు' అన్నాను, సామాన్యంగా చిన్నపిల్లలకి కలిగే బెరుకును పోగొట్టడానికి నా వృత్తిధర్మంప్రకారం అన్నట్లుగా. 'బయం లేదే. ఫొటో తీయించుకొందికి ఏం భయం?' అంది. కేవలం ఆ మాటను పట్టుకొని అందులో ఏమయినా ప్రత్యేకత ఉందా అని చర్చిస్తే నేను నిలబడలేకపోవచ్చును. కాని, ఆ చిన్నిమాటతే నాలో అదివరకెన్నడూ కనబడని నూత్నభవనాలకు ద్వారాలు తెరిచేయి. అని అనడంలో ఏమీ విశేషం లేదు. నా అతిఉత్సాహంతో ఫొటోను గాని చెడగొట్టను కదా అన్న అనుమానం కూడా కలిగింది ఆ సమయంలో. "ఏదమ్మా, నావంక చూడు, నిజమే, నీకేం భయం లేదు. ఒక్కక్షణమే, ఏదీ చిన్న నవ్వు"— అన్నాను. కేవలం ఆ నవ్వును వర్ణించడం కోసమయినా నేను కవిత్వం నేర్చుకొని ఉండవలసింది. శరత్కాలంలో ప్రశాంతంగా స్వచ్ఛంగా ప్రవహించే స్రవంతిలో ప్రతిబింబించే చంద్రబింబపు కలకలకంటె మనోజ్ఞంగా స్పృహణీయంగా ఉంది ఆనవ్వు. మాటల్లో చెప్పడం ఆరంభించేసరికల్లా ఒక్కొక్కమాటతో నా మనస్సులోని చిత్రానికి ఒక్కొక్క మైలు దూరంగా వెళ్లిపోతున్నట్టనిపిస్తుంది. అదివరకు సౌందర్యమీమాంసతో చాలా తపనపడిన మనిషినే నేను. అందులోనూ నా వృత్తిధర్మంకూడా అటువంటిదే కదా—ప్రకృతిలో మామూలుగా కంటికి రమ్యంగా కనబడే దృశ్యాలనూ, ఛాయాచిత్రాలలో నిస్సమానంగా కనబడే దృశ్యాలనూ, అన్ని కాలాలలోను ప్రఖ్యాతులయిన చిత్రకారుల కల్పనాశక్తినీ, విభిన్నభంగిమములలో మానవ శరీరంలో ద్యోతమానమయే సౌందర్యప్రభనూ అత్యంతమూ ఆరాధించినవాడినే. అయితే అందుకు నా ఒంటరి బ్రహ్మచారిజీవితము కూడా కొంత తోడుపడిందనుకోండి. వచ్చిన డబ్బులో, నా కొద్దిపాటి అవసరాలకూ సరిబడగా మిగిలినది యావత్తూ సౌందర్యాన్వేషణకే వినియోగం చేసేననడం అతిశయోక్తి కాదు.

ఈ గొడవలో పడి అసలుసూత్రం విడిచిపెట్టేను. ఆ అమ్మాయిఫొటోతీయడం అయిపోయింది. కాని నాకు ఏమిటో ఎన్నాళ్లనుండో కలిసిఉన్న వ్యక్తికి దూరంగా వెళ్లిపోతున్నట్టనిపించింది. నా మటుకు నాకే ఇందులో సబబు కనిపించదు. 'ఇంకొక్క రెండునిమిషాలు ఆగగలరా, మరొక ఫొటో తీసుకొంటాను'- అన్నాను వాళ్ల నాన్నగారితో. ఆయన 'అలాగే, ఉంటాముగాని, ఏం, ఇది చెడినట్టు మీ కనుమానంగా ఉందా?' అన్నారు.—"లేదండి, నాకే సరదాగా ఉంది, మా ఆల్బమేలో మంచి ఫొటో లుండడం మాకు లాభమే గాని, నష్టం లేదండి. అయితే ఈమారు అమ్మాయిఅలంకరణం కొంచెం మార్పుచేస్తాను. మీ కేం అభ్యంతరం లేదుకదా?' అన్నాను.

వీలయినంతగా ఫొటోకి అని చేసిన ప్రయత్నం కనబడకుండా చేసి నేను ఫొటో తియ్యడం పూర్తిచేసేసరికల్లా వచ్చేడు మా నౌకరు కుఱ్ఱవాడు, నేను చెప్పిన చాక్లెట్ల పేకెట్టు పట్టుకొని. నేను తీసుకో అమ్మా అంటే వద్దనకుండా, తీసుకోకుండా వాళ్ల నాన్నగారి మొగంవంక చూసి ఊరుకొంది. ఆయన "ఎందుకండీ— అనవసరంగా తెప్పించేరు. నేను డబ్బిచ్చేస్తాను" అని నాతో అని వెంటనే వాళ్ళమ్మాయితో "తీసుకోఅమ్మా, ఇస్తూ ఉంటే వద్దనకూడదు" అన్నారు.

సరోజ మాట్లాడకుండా తీసుకొని నా కళ్లలోకి పరీక్షగా చూసింది. ఆ చూపులో వెనకటి మందహాసస్ఫురణ లేదు. కాని, ఆ ఒక్కచూపులోనే, ఏదో నన్ను పూర్తిగా అర్థంచేసుకోవాలన్న ప్రయత్నం నిండినిబిడీకృతమయి ఉన్నట్టు కనిపించింది. ఆనాడూ ఆమర్నాడూ తక్కిన ఏపని చెయ్యడానికీ మనస్కరించలేదు.

ఆమర్నాడుసాయంత్రం వాళ్లింకా ఎప్పటికీ రారేమా అని నేనే తొందరపడ్డాను. చివరికెల్లా అయితే నేం వచ్చేడు. నేను అనుమానించినట్లుగా ఆయన ఒక్కడే కాకుండా సరోజనుకూడా తీసుకొనివచ్చేరు వాళ్లనాన్నగారు. ఆయన ఫొటోలు చూసి, 'నిజమే మీరు రెండవఫొటో తియ్యడం మంచి పనే అయింది. దానికంటె ఇదే చాలా బాగుంది' అన్నారు.

"మొదటిది మాత్రం బాగులేదాండి?" అన్నాను నేను.

"బాగులేదని కాదులెండి, గాని, అంతకంటె కూడా ఏదయినా చూడండీ, మీరు ఆర్టిస్టులు, అంచేత మీకు ఏవిధంగా ఫొటో తీయించుకొంటే బాగుంటుందో తెలుస్తుంది' అని కొంచెం ఆగి, మరి రెండు మూడు నెలలు పోయేక మీరు మా కుటుంబం అంతటికీ ఫొటో తియ్యాలి సుమండీ' అన్నారు.

కాశ్మీర్
అన్నిదగ్గులకు అమోఘమైనది
గిరిజా & కో., రాజమండ్రి




'అలాగే, తప్పకుండాను. అంతకంటె కావలసిందేముంది అన్నాను నేను. ఆయన రెండవఫోటోకికూడా డబ్బిస్తూ ఉంటే నేను పుచ్చుకోలేకపోయేను.

'రెండవది మీరు తియ్యమనలేదే, అది కేవలం నేను నాసరదాకోసం తీసుకొన్నది; మీ అమ్మాయిఫోటోగనక మీకు రెండు కాపీలు ఇస్తున్నాను. అంతే. దానికి మీరు డబ్బివ్వనక్కర్లేదు. మొదటిదానికిస్తే చాల్నన్నాను. ఆయన కాదన్నారుగాని చివరికి నామాటే నెగ్గిందిలెండి.

అప్పటినుండి నాకూ ఆఅమ్మాయికీ నేస్తం ఆరంభం అయింది. మా స్టూడియోకి దగ్గర్లోనే వాళ్ళ యిల్లు ఉండడంవల్ల రోజూ ఉదయం సాయంత్రం చాలా భాగం మాస్టూడియోలోనే ఉంటూ ఉండేది. ఒక్కరోజు ఏ కారణంచేతనయినా, ఆ అమ్మాయి రావడం ఆలస్యం అయితే, నాకు ఏపనీ తోచేదికాదు. ఇక సరోజసంగతీ అంతే. ఎప్పుడయినా నేను ఏవో గ్రూఫ్ ఫోటోలూ అవీ తియ్యడానికి వెళ్ళినప్పుడు 'మళ్ళా వేగం వస్తావుకదూ' అనేది. రెండుమూడుమార్లు నాతోకూడా తీసుకొని వెళ్ళేను అటువంటి సందర్భాలలో.

కేవలం ఆ అమ్మాయికోసమే నేను ఎన్నెన్నో చిన్నపిల్లలకి యిష్టపడేకథలూ ఆటలూ నేర్చుకొన్నాను. అదివరకు నాచిన్నతనంలోకూడా అట్టే ఇష్టపడని పిప్పర్మెంట్లూ చాకులెట్లూ ఆఅమ్మాయితో స్నేహం కలిసినతరవాత ఎంతో రుచిగా ఉండేవి. ఆమూడు నాలుగు నెలల్లోను ఒక యాభైకి పైగా ఆ అమ్మాయి ఫోటోలు తీసి ఉంటాను. మా స్టూడియో అలంకరణానికి అదివరకు ఉపయోగపడిన చాలా ఫోటోల స్థానంలో ఆ అమ్మాయి ఫోటోలు నెలకొన్నాయి. స్టూడియోకి వచ్చేవాళ్లందరూ సరోజను మా అమ్మాయనే అనుకొనేవారు. నిజం చెప్పినా ఒకంతట నమ్మే వారు కారు.

మా స్నేహం క్రమంగా చిన్న చిన్న హాస్యాలు చేసుకొనే అంతటి స్థితికి వచ్చింది. ఉహుఁ రోజూ నీ ఫోటోయేనా? ఇవాళ నాఫోటో నువ్వు తీస్తేనేగాని వీల్లేదనేవాణ్ణి. 'మరయితే కదలకుండా కూర్చో' అని కెమేరానానకాతల కుర్చీవేయించుకొని, నిలబడి, దిగివచ్చి, నన్ను సరిగా ఫొటో తీయించుకొందికన్నట్లుగా సర్ది కూర్చోబెట్టి, ఉహుఁ కొంచెం పక్కకి తిరగండి, సరిగా కెమేరావంక చూడండి, నేను రడీ అంటాను. అని వెళ్ళి గుడ్డ కప్పుకొని చూసి, మళ్లీ తిరిగివచ్చి సర్ది, చివ్వరికి రడీ అని వైరురిలీజర్ నొక్కేది. అక్కడితో ఆ ఆట సరి-నిజంగా ఫోటో తియ్యడానికి ప్లేటుండాలనీ, తరవాత కూడా చాలా తంతుందనీ సరోజకి తెలియదా అంటే తెలియకకాదు, మరి రోజూ చూస్తున్నదేకదూ. అయినా ఆటకేమిటి, ఎక్కడికక్కడే నిజమూ కల్పనా కూడాను,

(30-వ పేజీ చూడుడు)

# కార్యకారణాలు

(15 పేజీ తరువాయి)

అందులో చిన్నపిల్లల కేముంది, వాళ్ల ఊహాశక్తికి ఏమీ అడ్డుండదు ఏ పనికిరాని వస్తువిచ్చి, ఏ మహావస్తువుగా భావించమన్నా భావించగలరు-మనం భావించమని అనక్కరలేదు. వాళ్ల భావనాశక్తిని మన యీ మహాసత్యమనుకొనే వాస్తవికజ్ఞానంతో అరికట్టకుండా ఉంటే చాలును; వాళ్ల ఆనందాన్ని వాళ్లే సృష్టించుకోగలరు. అయితే ఇప్పుడు నే నీకబుర్లన్నీ చెప్తున్నాను గాని, అప్పుడు నాకు వేరే ఉద్దేశం అంటూ ఏమీ ఉండేదికాదు. ఆ అమ్మాయి దగ్గరగా కూర్చొని, ఏవేవో అమాయికంగా కబుర్లు చెప్తూఉంటే, ఏవో ఆటలు కల్పిస్తూఉంటే ఎంతో సరదాగా ఉండేది. అంతే.

ఇక తను ఇంటికి వెళ్లిపోయేముందు ఒక రకం బేరం నడిచేది మా యిద్దరికీ నడుమ.

"రోజా మరి నీ ఫోటోయేనా? మరి మీ తమ్ముడి ఫొటో ఎప్పుడు తీయిస్తావు?" అని అడిగేవాణ్ణి, తానే వాళ్లింట్లో యజమాని అయినట్లుగా.

"తాను కూడా తీసిపోకుండా, వాడింకా పెద్దవాడు కాందే! మరొక్క రెణ్ణెల్లుపోతే, అప్పుడు మానాన్నగారూ, అమ్మ, తమ్ముడూ, నేనూ అందరం కలిసి తీయించుకొంటాము-అనేది.

"మరి నీ కిన్ని ఫొటోలున్నాయికదా, వాళ్లతో కలిసి ఎందుకూ?"

"మరి మా తమ్ముణ్ణి నేను ఎత్తుకోవద్దూ?"

"నువ్వెత్తుకోగలవూ? ఊహుఁ నేనన్మను."

"ఓ, ఎత్తుకోలేకేం, మా అమ్మ ఎప్పుడేనా పని తొందర్లో ఉన్నప్పుడు, రామి గాని రాకపోతే, మరి వాడేడుస్తూ ఉంటే"

"అబ్బ, అన్నీ జరగాలన్నమాట, ఊఁ"

"నా ఒళ్లోనే తమ్ముణ్ణి కూర్చోబెడుతుంది. మరొక్క రెణ్ణెల్లుపోతే మా తమ్ముణ్ణి నేను ఎత్తుకోవచ్చునట! మా అమ్మ చెప్పింది."


"మీ అమ్మ నిన్ను ఎత్తుకోనియ్యదులే, నువ్వు పెంకిపిల్లవిటకమూ?"

"లేదు తమ్ముడే పెంకివాడు. నేనే మంచిదాన్ని."

"మంచిదానివైతే, ఇవాళ పాఠం పూర్తిగా చదువుకొని, రేపు వేగం రావాలి. వెళ్లిపోతున్నావా? ఉండుండు. అటు తిరుగు. చేతులిలా వెనక్కి పెట్టు. ఊఁ గట్టిగా ముయ్యి. ఇంటికి వెళ్లేవరకూ విప్పకు, జాగ్రత్తగా వెళ్లిపోతావుకదూ-" అని మెట్లు దింపి తిరిగి డాబాపైకి సందుమలుపు తిరిగే వరకూ కళ్లతో అనుసరిస్తూ ఉండేవాణ్ణి.

ఇది అసలు సామాన్యంగా జరిగే మా వీడ్కోలువైఖరి.

ఇల్లా మేమిద్దరం సరదాకి రోజూ అను

పూరీలు ఇంక రుచికరముగానుండుటకు
ఈవిధముగా డాల్డాతో
తయారుచేయండి

గోధుమపిండిని మరియు ఉప్పును కలిపి జల్లించండి. ఒక గిన్నెడు పిండిని తీసుకొని దానిని రెండు తేనీటి చంచాడు డాల్డాతో రుద్దండి. మెల్లగా పిండితో నీటిని కలుపి దానిని బాగా పిసికికలుపి ముద్దగాజేసి నీటిని జల్లండి. తరువాత దానిమీద మూతమూసి అరగంటసేపు వేరుగా యుంచండి. తరువాత చిన్న చిన్న గుండ్రని ముద్దలు తయారుచేసి వీటిని అప్పడాలకర్రతో ఒత్తండి. ఒక మూకుడులో డాల్డాను వేడిచేసి ఇవి బాగా ఉబ్బేవరకును కొద్దిగా గోధుమవర్ణమును పొందేవరకును వీటిని వేపండి. తరువాత అధికముగానుండు డాల్డా అంతా పోయేటందుకు వీటిని ఒక శుభ్రమైన కాగితముమీద నుంచండి.


డాల్డా శాకములనుండి తయారుచేయబడిన ఒక శుద్ధ క్రొవ్వుపదార్థమగుటచే అది చాల కాల వేపకమునకు చాలమంచిది. ఇందువలన ఆహారములు సరిగా అగుటకు ఎంతకాలము కావలెనో అంతకాలము అది వండనిచ్చును.

పోషకత్వము మనమెంత తినెదమో దానిమీద మాత్రమే ఆధారపడునా?

ఉచిత సలహాకొరకు ఇవ్వాళో—లేక ఏరోజైనను వ్రాయండి:

ది డాల్డా అడ్వైసరీ సర్వీస్

పోస్టు బాక్సు నంబరు 353, బొంబాయి 1




HVM. 120-172 TL

కోగా అనకోగా ఒకనాడంతట నిజంగానే వచ్చింది వాళ్ల కుటుంబం అంతటికీ నేను ఫోటో తియ్యవలసినరోజు. అయితే అందు వల్ల నా కు గా ని సరోజకు గాని ఏమీ ఉత్సాహం కలగలేదంటే అందుకు తగిన కారణం లేకపోలేదు. వాళ్ల నాన్నగారికి ఆ వూరినుండి బదిలీఅయిపోయిందట. మరొక వారంరోజులలో బయలుదేరిపోతారట. ఏంచెయ్యగల్ను. ఎలాగూ తప్పేది కాదు. నేనే అదోగలాగుంటే ఆ అమ్మాయి కెల్లా ఉంటుంది. పోనీ, ఏవిధంగానయినా బదిలీతప్పిపోకూడదూ? ఆగితేమాత్రం, ఎప్పటి కయినా ఈచిక్కు తప్పేది కాదు. అసలు పొరపాటంతా ఇంత తక్కువకాలంలో ఇంత గాఢంగా స్నేహం చెయ్యడంలోనే ఉందికాబోలు. ఇప్పుడయితే ఇన్ని మాటలు చెప్పగలుగుతున్నాను. అప్పుడేమిటో, మనస్సు ఒకక్రమాన్ని అనుసరించి ఆలోచిస్తేకదూ. ఎంతోకాలంనించి కూడబెట్టుకొని, ఇదే జీవితసర్వస్వ మనుకొన్న నిధిని పోగొట్టుకొన్న మనిషిలాగ నేను అప్పట్లో ఎక్కువ మాట్లాడనూ ఆలోచించనూ కూడా అశక్తున్నయేను.

ఆవేళసాయంత్రం నేను వాళ్లింటికి వెళ్లేసరికల్లా సరోజ గుమ్మంలో కనిపించి, నాన్నగారు ఇంట్లో లేరు, ఇప్పుడే వస్తారంది.

నేను మా నౌఖరుకుఱ్ఱవాణ్ణి అక్కడే గుమ్మంలో కూర్చోమని, ఆయన రాగానే వచ్చి చెప్తే వస్తానని చెప్పి, వెనక్కి తిరుగుతూఉండగా ఆవిడ వచ్చింది. "ఇప్పుడే వచ్చేస్తారు. వాళ్ల ఆఫీసరుగారు ఏదో ముఖ్యమయిన ఒక్కమాట చెప్పవలసి ఉందని కబురుచేసేరు–" అంది. ఇంకా ఆవిడ ఏమో అనదలచినట్లే ఉంది. కాని మాటలుమాత్రం అక్కడితో ఆగిపోయేయి–ఈవిడ మాయింటర్మీడియేటు స్నేహితురాలు సీతాదేవికదూ? అప్పుడు నాకు నాటకంలో నాయకిపాత్ర వేసినప్పుడు, ఈవిడేకదూ అడిగ్గానే తన సిల్కుచీర ఇతరఅలంకారాలు ఇచ్చింది. ఇంతకాలం ఇంత దగ్గరలో ఉండి, ఒకరి నొకరం తెలియకుండా ఎలా ఉండగలిగేమో? అప్పుడు నేను చదువుకొనే రోజుల్లో మామూలుఅర్థంలో ఆమెను ప్రేమించే నన డానికి వీల్లేక పోయి నా దూరంనుండి ఆమెను ఆరాధించేవాళ్లలో నే నొకణ్ణన డానికి ఏమీ అభ్యంతరం లేదు. ఏమంటే నాది స్కాలర్‌షిప్పుల చదువు. బట్టలకి కూడా నానాతాపత్రయం పడవలసివచ్చేది. ఉన్న కొద్దిపాటి తీరికసమయమూ ట్యూషన్లతోనూ, ఒక ఉద్దేశమూ నిశ్చయమూ లేకుండా చేసే ఏవేవో అనువాదాలతోనూ గడచిపోతూఉండేది. ఆ వచ్చే కొద్దిపాటి రూపాయిలుకూడా ఎంతో విలువయినవిగా ఉండేవి ఆరోజుల్లో. ఇంతకీ అసలు చెప్పదలచిన సంగతేమిటీ అంటే, ఆరోజుల్లో నా దృష్టికి సీతాదేవి కేవలం పుస్తకాల్లో చదివిన వ్యక్తులంత తోచీతోచనట్లుగా కాకపోయినా, సినీమాలలో చూసిన వ్యక్తులంత దూరంగానూ కనిపించేది. ఎదురుగా మనిషి కనిపిస్తూనే ఉన్నా ఎప్పుడయినా మాట్లాడినా ఏమయినా ఆ మరుక్షణానే ఏదో స్వాప్నికజగతిలోని అనభవంవలె అనిపించేది ఆ సంఘటన.

అయితే సరోజ సీతాదేవికూతురన్న మాట. కాబట్టే నేను ఇంతగా ప్రేమించ గలుగుతున్నానేమో–అహా అల్లా ఎల్లా కుదురుతుంది? ఈవిడ సీతాదేవి కాకపోతే మాత్రం సరోజకూ నాకూ నడుమ ఉండే స్నేహంలో వీసమంతయినా వార ఉండ గలదా?

అలా నిలబడి ఏదో మాట్లాడాలని అనుకొంటూనే ఉన్నానుగాని, ఏమాటా నోట రాలేదు. ఏవేవో ఒక స్ఫుటమయిన రూపంచెందని అప్రస్తుతమయిన ఆలోచనలే అన్నీ.

చివరికి సీతాదేవే ఆరంభించింది. 'మీరేనా? అమ్మాయి రోజూ ఫోటోల పంతులుగా రంటూఉంటే ఎవరో అనుకొనే దాన్ని' అంది.

ఆతరువాత నన్ను వాళ్ల ఆయన వచ్చే వరకూ ఉండమని అట్టే బలవంతం చెయ్య నక్కరలేకపోయింది. ఆవిడ కాఫీ ఇస్తూంటే "ఎందుకు లెండి?" అన్నాను. "అహా, అల్లా అంటే ఎల్లా చెప్పండి? అప్పటి స్నేహంమాట మరచిపోయినా. అప్పటిఆకొద్దిపాటి పరిచయాన్ని ఆవిడ స్నేహంగా ఉటంకించడం నాకు చాలా సంతోషాన్ని కలిగించింది. ఇప్పుడు మా అమ్మాయిగురించి రోజూ మీరు పడుతున్న తాపత్రయాని కయినా......"

'అంత తాపత్రయమయితే నేను భరించలేకపోయేవాణ్ణి. అమ్మాయి దగ్గర ఉంటే అసలు నాకు కాలమానమే తెలీదు'

"దానికీ అంతే. ఒక్కక్షణం ఇంట్లో ఉండదు. అయితే మేము ఆర్నెల్లు తాపత్రయపడి దానికి అక్షరాలయినా సరిగా చెప్పలేకపోయేము. ఇప్పుడిప్పుడే అది దాని పుస్తకం చదువుకోగలుగుతూందంటే అది మీ ప్రభావమే."

'ఇందులో నా గొప్ప ఏముందిలెండి. కబుర్లూ కథలూ చెప్పుకొని, అలా కొంత కాలం గడపగా ఏమీ తోచక మార్పు కోసం అక్షరాలు చెప్పడం మొదలుపెట్టేను. అక్షరాలూ గుణింతంమాత్రమే నేను చెప్పినవి. తరవాత తక్కిన చదువు కోవడం అంతా తనే నేర్చుకుంది. "ఏం సరోజా! అంతేకదూ ?"

'అదుగో చూసేరా? మీ రంతలా ముద్దు చెయ్యబట్టే మామాట వినకుండా తయారయింది.'

"నే నమ్మను. ప్రతిదానికీ అల్లా అయితే అమ్మకి ఇష్టం లేదు. ఇల్లా చేస్తే నాన్నగారికి కోపం వస్తుంది" అంటూ ఉంటుంది కదా అటువంటి అమ్మాయి మీ మాట వినక పోవడ మేమిటి? అయినా మరి మీ కా భయం అక్కరలేదు. మీ అమ్మాయి నామాట విని చెడిపోకుండా మీరు మరొక ఊరు వెళ్ళిపోతున్నారుకదా ?"

"ఏమిటోనండీ ఈ బదిలీలు. పిల్లి పిల్లలను ఏడిళ్ళకు తిప్పుతుందన్నట్లుగా ఎక్కడా స్థిరంగా ఒకచోట ఉండనియ్యరు. అయితే అదీ మంచి ఊరే, ప్రమోషనుమీద పంపిస్తున్నారుగాని, ఇక్కడ ఈ మూడేళ్లాయి ఉండిపోయేక కదలా లనిపించడంలేదు." అని ఆవిడ ఊరుకొంది నాకు మాటలాడ్డానికి వంకుయిచ్చి.

అయితే అంతవరకు ఏమి మాట్లాడాలో అనుకోకపోవడంచేత నేను వెంటనే ఏమీ మాట్లాడలేకపోయేను.

ఆమె అదివరకల్లా అడగాలనుకొంటూ ఉన్న ప్రశ్నే ఏదో హఠాత్తుగా జ్ఞాపకం వచ్చినట్లుగా, "అయితే మీరు మా అమ్మాయినే ఇంతలా ముద్దుచేస్తున్నారు కదా, మీ అమ్మాయిల నెలా చూస్తున్నారో ?" అంది.

నేను అవివాహితుణ్ణని తెలిసే ఆమె ఇల్లా

గనోక్యూర్
అన్ని సెగలకు గంటలో గుణము
కేసరి పార్మశి, రాజమండ్రి

అడుగుతున్నాదేమో ననిపించింది అప్పుడెంచేతో.

"మా అమ్మాయిలనా? నేను చాలా హింసపెట్టే కఠినాత్మురాలిని పేరుపడ్డాను సుమండీ. అసలు మా శ్రీమతే నేనంటే గడగడలాడుతుంది. మా అమ్మాయిలు ఎప్పుడూ నాకంట పడనేపడరు. పడితే ఎందుకో ఒకందుకు చీవాట్లూ దెబ్బలూ తప్పవు. మధ్యలో అడ్డుకోబోతే వాళ్ళమ్మపనీ అంతే" - ఎంతో నిజంగా అన్నట్లు గంభీరంగా మొగం పెట్టి అన్నానేగాని, మాటంతా పూర్తి అయేక నవ్వకుండా ఉండలేకపోయేను.

ఆమెకూడా నవ్వుతూ "అబద్ధం ఆడడానికయినా అలవాటుండాలి. అయితే ఇంకా పిల్లలు లేరన్నమాట" - అంది.

"పిల్లలే కాదు...' అని ఆగిపోయేను.

'అయితే ఇంతవరకూ మీరు పెళ్ళే చేసుకోలేదంటారూ? నేన్నమ్మను' అంది.

'అంత నమ్మకపోవలసినంత వైచిత్ర్యం ఇందులో ఏముందిగనక?' అన్నాను వీలయినంత సహజంగా.

'ఏమీ లేదులెండి' - అని ఆమె కావాలని విషయం మార్చి, 'అప్పుడు మనతో కలిసి చదివిన వెంకటశాస్త్రిగారు మొన్న కనిపించేరు' అంది.

"ఎవరు, వెంకటశాస్త్రి, ఆ పిలక, గాంధీటోపీ, అత్తాకోడళ్ళంచుల ఉత్తరీయమూ, వాడేనా?"

'ఆయనే, కాని, ఇప్పుడా వేషమంతా మారిపోయింది లెండి, కళ్ళజోడు, క్రాపు, సూటు - సీతాదేవిగారూ అంటూ దగ్గరకు వస్తే నేను ఎవరో అనుకొన్నాను.

'ఏంచేస్తున్నాడేమిటి?'

'బియే అయింతర్వాత రెండేళ్లు ఏవేవో ఉద్యోగాలు చేసి, అప్పుడు యమ్. ఏ చదివి ఎక్కడో హైస్కూల్లో ఇంకా మాష్టరుగా ఉంటున్నారట. ఈ సంవత్సరం ఆఖరికి లెక్చరరుగా అన్నా రావచ్చునట'

"ఏదో పోనీండి, ఒక్కడున్నా ఉన్నాడే, అప్పటి మన బేచిలో చదివిన చదువు సార్థకపరచుకొనేవాడు."

ఆవిడకి ఈమాట ఎంతమాత్రమూ ఇష్టపడలేదు. 'మీరూ అదేమాట అన్నారు. చదివిన చదువు సార్థకపరచుకోవడం అంటే, ఆ పాతపాఠాలే మనకంటె నిరుత్సాహంగా బాధపడే కుర్రాళ్ళకు నూరిపొయ్యడమనేకదూ మీ అర్థం? ఏమో నామటుకు నేను, బి. యే. పూర్తిఅయేలోపుని ఉత్సాహంగా చదివేనని చెప్పుకోదగినవి వేళ్ళమీద లెక్కించడానికికూడా చాలవు తరవాతే నిజంగా నే నేమయినా చదువుకొన్నది."

"మీరు ఒక్కరు అటువంటివాళ్లు ఉంటే ఉండవచ్చును. మరి మాలాటి నిత్యజీవితంలో పుస్తకంతో సంబంధంలేని వాళ్ళమాట?"

'ఏం మీరుమాత్రం, ఈ రకమయిన కళని అభివృద్ధిచేసేరుకదా! చదువుకోవాలంటే అందుకు తగిన తాహతు ఉన్నప్పుడు ఎప్పుడో చదివిన ఆ పాతపాఠాలను ఏకరవు పెట్టి చిన్నపిల్లల మనస్సులలో నూరిపోయకపోతే మాత్రం వచ్చే నష్టం ఏవిటి చెప్పండి?—

ఆవిడ ఈ ధోరణితో నా మనస్సుమీది ఎంతో బరువు తీసి వేసినట్లయింది. నాలోనూ ఇటువంటి ఉద్దేశాలే వున్నా, ధైర్యంగా యెన్నడూ నాలో నేనయినా అనుకోలేకపోయేవాణ్ణి. ఈ వృత్తిలో ఉన్నానంటే, ఇది నా మనస్సుకి సంతృప్తి నిస్తున్నాదన్నా, తక్కిన కాలేజీ చదువును సార్థకపరిచే వృత్తులకన్నా కొద్దిగా ఎక్కువగానే డబ్బువస్తున్నాదన్నా అది సరైన కారణంగా ఒక్కడూ ఒప్పుకోడు. ఏదో ఎందుకూ పనికిరాక ఇందుకు సిద్ధపడ్డ బాపతు' అనుకొంటారు.

అనుకొంటే మీకేం నష్టంలెండి మీ చిత్తం వచ్చిననాడు పనిచేస్తారు. లేనినాడు శలవు పెట్టనక్కరలేదు. ఎక్కువ ఓపికఉండి అదృష్టం కలిసివస్తే పదివేలు ఆర్జించగలరు. ఉద్యోగం అని జీతం ఎంతవచ్చినా నెలాఖరువేళకు రోజులు లెక్కపెట్టక తప్పదు. స్వేచ్ఛ అసలే ఉండదు. 'అయితే, మరి మీరు మీ ఫస్టుక్లాసు, యూనివర్సిటీ ఫరుడు రేంకులో వచ్చిన డిగ్రీని, బొట్టు పెట్టెలో పెట్టి పూజ చేస్తున్నారన్నమాట?" అని అడిగేరు ఏదో మహాహాస్యరసభరితమయిన ప్రశ్నను అడిగినట్లుగా.

"మీరేమన్నారు?"

"ఏమనడానికి ఏముంది? చించి చిత్తుకాగితాలబుట్టలో పారెయ్యడానికి కూడా అభ్యంతరంలేదు. ఇప్పుడున్నట్టే పరిస్థితులుండి, కాలం గడిచిపోయేమాటైతే' అన్నాను. అని కొంచెం ఆగి, మీకూ నా సమాధానం ఇష్టపడినట్లు లేదే-'అంది.

"లేకులేదు పూర్తిగా ఇష్టపడింది. అయితే మీవంటి తెలివయినవాళ్ళూ చాకచక్యం ఉన్నవాళ్లూ ఇలా మీ నైపుణ్యానికి తగినంత పనిలేకుండా ఇంటి నాలుగుగోడల మధ్యా బద్ధకంగా కూర్చోడం దేశానికి కొంచెం నష్టం చెయ్యడం అయితే అవుతుందేమో. అయితే వ్యక్తిగతంగా అది మంచిది కావచ్చునడానికి నాకూ అభ్యంతరం లేదు."

మీ మాట మరీ చిత్రంగా ఉందే. మీరు అవునంటున్నదీ కాదంటున్నదీ తెలియకుండా ఉంది. నేను పనీపాటూ లేకుండా బద్ధకంగా కూర్చుంటున్నాననేకదూ. అలాగే కనిపిస్తుంది లెండి. తీరా, నేను ఏదో నౌఖరీలో ప్రవేశించి మహా చెయ్యగలిగిన ఘనకార్యమేమిటో తెలియదు. ఇప్పటికే ఎక్కువగా ఉన్న నిరుద్యోగులయిన యువకులసంఖ్యకి మరొక అంకె చేర్పించగలనంతే. అంతకంటె నాకేం ఆధిక్యం కనబడలేదు. అంతకంటె మా పిల్లలనుగురించి పడే ఈ తాపత్రయం చాలా విలువయినదిగా ఎక్కువ సంతోషాన్నిచ్చేదిగా ఉంది. నా యింటిని నేను చక్కదిద్దుకోవడం కూడా దేశంలో ఒక భాగాన్ని బాగుపరచడమే కదా. నేను చెయ్యలేని ఆ దేశాన్ని మరమ్మత్తు చెయ్యడం ఏదో మా పిల్లలు చెయ్యకపోరు' అంది ఆవిడ కొద్దిగా ఆవేశంతోనే.

అరరె అనవసరంగా ఆవిడమనస్సు నొప్పించానుకాబోలనిపించింది—"నిజమే, మీరన్నది. ఇటువంటి పిల్లల పురోభివృద్ధికి పరిశ్రమించడంకంటే, విలువయిన దేశసేవ అంటూ ఉండదు. కాని, పెళ్ళి చేసుకొన్నంతమాత్రంలో అందరికీ మీ సరోజలాటి అమ్మాయిలు కలిగితీరుతారని ఏమి నిశ్చయం లేదుకదా?" అన్నాడు

ఏమిటో మీ మాట నాకు సరిగా అర్థం కావడంలేదు. మా పిల్లలో ఉన్న విశేషమేమిటి? నల్లగా ఉంది. మీకంటే ఎందుకో దానిమీద అభిమానం కలిగిందిగాని, మా యిరుగు పొరుగులవారు దీన్ని రణపెంకె, గాలుగాయి - అంటారు. ఇంతకీ, తమ పిల్లలు తమకే బాగుండని తల్లిదండ్రులు ఎక్కడా ఉంటారనుకోను. నేను వెంటనే ఏదో తీవ్రమయిన సమాధానం చెప్తానేమో అన్నట్లుగా ఆమె నా మొగంలోకి చూసింది. అలా కొంచెంసేపు చూసి, "ఆఁ తెలిసిందిలెండి, నాకు మీ సంగతి. మీకు పెళ్ళి పెళ్ళామూ ఈ బాదరబందీ అంతా లేకుండా పిల్లలుమాత్రం కావాలి. అంతేనా?" అంది.

అంత ఆత్మీయగా మాట్లాడే ఆమె ముందు నిబ్బరంగా అబద్ధం ఆడే శక్తి

లేకపోయింది నాకు. "పిల్లలుకూడా కావాలని ఆమన్నను మీ అమ్మాయిని చూసేవరకూ తెలుసుకోలేకపోయేను" అన్నాను.

అంతలో వాళ్ళ ఆయన వచ్చేరు. మామూలు జగత్తులో పడ్డాము. ఫోటో తీయడం అయిపోయింది. తరవాత వారంరోజులూ వాళ్ళు వెళ్ళిపోయేవరకూ సరోజ సుమారు నాదగ్గరే ఉందని చెప్పవచ్చును. ఆ తరవాత ఒక వారంరోజులు స్టూడియో కట్టేసి, మా స్వంత ఊరు వెళ్ళి, అక్కడి శిథిలమయిన నా ఇంట్లో ఉంటూ, నావి కాని పొలాలూ తోటలూ చూడ్డంతోనూ, అందరికీ ఆత్మీయవలె కనిపించే ఏటి ఇసుకతిన్నెల సౌహార్దాన్ని చవిచూడ్డంతోనూ, నన్ను నేను మరిచిపోవాలని ప్రయత్నం చేసి చేసి విసిగి తిరిగివచ్చేను.

నిజంగా కాలమానంలో చూస్తే ఒక మూణ్ణెల్లకంటె ఎక్కువ గడవలేదు. కాని సరోజ ఎవరో నా చిన్నతనంలో ఆడుకొన్న అమ్మాయిలంత పెద్దదిగా అంత దూరంగా వెళ్ళిపోతూంది మనోయవనికమీద.

ఆరోజు మధ్యాహ్నం మూడుగంటలకి అప్పుడే నిద్రనుండి లేచేను. ఎదురుగా వెంకట్రామయ్యగారు (అప్పుడాయనపేరు నాకు తెలీదు) ప్రత్యక్షమైనారు. ఆయన నేను చూపిన కుర్చీలో కూర్చొని, అట్టే డొంకతిరుగుడు లేకుండా చెప్పుకుపోసాగేడు. "మా పొరుగు సబ్‌రిజిస్ట్రారుగారివల్ల తెలిసింది. వారికీ మీకూ ఏదో దూరపు బాంధవ్యం కూడా ఉందిట. ఆయనభార్య సీతాదేవి చెప్పింది:—మా అమ్మాయికూడా స్కూలు ఫయినలు పాసయింది. పదహారేళ్ళుంటాయి. ప్రస్తుతం మాస్టరీ చేస్తూంది. అదివరకల్లా పెళ్ళి చేసుకోను. ఇంకా ఇలా మాస్టరీ చేస్తూనే, బి. యే. పూర్తిచేస్తానంటేని. ఇప్పుడు ఆవిడ సీతాదేవి చెప్పినమీదట ఇష్టపడింది నాతోకూడా మీరు చూడ్డానికి అమ్మాయిని తీసుకోనేరావాలనుకొన్నాను, కాని, అంతకంటె నాతో కలిసి మీరే అక్కడికి రావాలని ప్రార్థన. అలా అయితే అందరూ చూడ్డం అయిపోతుంది. ఇది అమ్మాయి ఫోటో" అని తన చేతిలోని భగవద్గీతలోంది తీసియిచ్చి, 'ఆవిడ సబ్‌రిజిస్ట్రారుగారి భార్య, నేను చూస్తే అతను చూసినట్టే లెక్క అన్నారులెండి. ఏమంత కట్నం ఇచ్చుకోలేకపోయినా, ఆవిడ చెప్పిన ప్రకారమే లాంఛనాలూ అవీ అంతా జరిపిస్తాము' అని, ఇక నావంతుపాఠం అయిపోయిందన్నట్లుగా మెదలకుండా కూర్చున్నాడు ఆయన.

అంతవరకూ నా సలహాతో కాదు' నా యిష్టంతో కూడా సంబంధం లేకుండా జరిగిన వ్యవహారం అక్కడితో ఆగిపోతుందా?

ఆవేళ సాగెగదిలో మా శాంతతో నేనన్న మొదటిమాట ఏదో జ్ఞాపకం లేదుగాని, తాను నాతో ఆడిన మొట్టమొదటిమాట మాత్రం ఎప్పటికీ మరపురాదు. 'అయితే మీరు సీతాదేవిగారూ, వాళ్ళమ్మాయి సరోజా చెప్పినంత మంచివారా?' అంది.

"సరోజవంటి పిల్ల ఉంటే అంతకంటె కూడా మంచివాణ్ణి కాగలను' అన్నానునేను.

"అసలు ఆ అమ్మాయిని చూసేక నేను పెళ్ళిచేసుకొందికి ఇష్టపడ్డానంది" శాంత.

"భేష్ బాగుంది ఇద్దరం ఒక్కలాంటి వాళ్ళమే. నీకు నేనక్కర్లేదు, నాకు నువ్వక్కర్లేదు. అంటే కేవలం అక్కర్లేదని కాదుగాని, ఇద్దరికీ అంతకంటే ఎక్కువగా వాళ్ళమ్మాయివంటి అమ్మాయి కావాలనుంది. పహవ్వా, ఎంత చక్కగా కలిసేయి మన అభిరుచులు" అంటూ పరస్పరం అక్కర లేదని తృణంక్రితమే వాచ్యంగాకూడా అనుకొన్నమే మిద్దరమూ ఒక్కటయేము—

అయితే ఇదంతా జరిగి పదేళ్ళపైగా అయింది. వాళ్ళ సరోజకి గతసంవత్సరం పెళ్ళి అయి, అప్పుడే ఒక కొడుకుకూడా పుట్టడం జరిగింది. పోని మా భార్యాభర్తల కోరిక తీరని కోరికగానే ఉండిపోయింది. ఈ సంవత్సరాంతంవరకూ చూసి, ఎవరిపిల్లనయినా, తల్లిపాలు విడిచిపెట్టినవయస్సు వచ్చినదగ్గరనుండీ పెంచుకోవాలనుకొంటున్నాము నేనూ మా శాంతానూ.


# పెరుగుచుండు పసిబిడ్డలకు విటోఫెర్రిన్ అత్యవసరం

పసిపాపలకు విటోఫెర్రిన్ యిచ్చి, వారి పెరుగుదలను గమనించండి. పెరుగుచుండు పాపాయిలకును, వ్యాధులనుండి తేరుకొనుచుండువారికిని, శరీరాభివృద్ధికి అత్యవసరమగు వస్తువిశేషాలు ఇందులో ఉన్నవి.



I·T·L

తయారించువారు:
ది మైసూరు ఇండస్ట్రియల్ & టెస్టింగ్ లాబొరేటరీ లిమిటెడ్,
మల్లేశ్వరం, బెంగుళూరు.

విక్రయ ప్రతినిధులు: బెస్ట్ & కంపెనీ, లిమిటెడ్,
పోస్ట్ బాక్స్ నెం. 63, మదరాసు.

82267